తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
12 ఏప్రిల్ 2025
సంపుటి : 286
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## భారత్ అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవల అత్యాచార ఘటన పై అధికారులతో ఆరా

వారణాసి తరంగాలు

భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి -మిగతా 2 లో




## టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు

హైదరాబాద్

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. -మిగతా 2 లో



## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు
- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ వెల్లడించిన మంత్రి సీతక్క

వరంగల్,తరంగాలు

తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల -మిగతా 2 లో

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి



మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలి

- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం
- మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్


హైదరాబాద్, తరంగాలు



మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా -మిగతా 2 లో

## బీఆర్ఎస్ సభకు అనుమతిపై 17లో గా తేల్చండి

ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



హైదరాబాద్,

హనుమకొండలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ -మిగతా 2 లో



## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కేసీఆర్ కుటుంబ దోపిడీపై సీబీఐ విచారణ జరపాలి
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డీమాండ్

హైదరాబాద్, తరంగాలు

ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని -మిగతా 2 లో



## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

- గౌలిగూడ నుంచి తాడ్‌బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ
- భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, తరంగాలు

హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరింత కోలాహలం నెలకొననుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని -మిగతా 2 లో

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాల ప్రకటన

- అధికారిక వెబ్‌సైట్..వాట్సాప్‌లో వెల్లడి
- ఫలితాలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ్


అమరావతి,తరంగాలు




ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా -మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చారో చెప్పాలి
- దీనిపై సీబీఐ విచారణ జరగాల్సిందే
- బీఆర్ఎస్ వర్కిర్ ప్రెసిడెంట్ కేటీఆర్ డీమాండ్



హైదరాబాద్ తరంగాలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. -మిగతా 2 లో

## భారత్,చైనా సుంకాల గొడవ



భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్

న్యూఢిల్లీ తరంగాలు

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# భారత్ అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

(మొదటి తరువాయి)

తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది.

# మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

(మొదటి తరువాయి)

అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు- మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు- అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు- చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు- పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటు-లో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు- ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు- పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు- ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ఎ÷-లాన్ను దృష్టిలో పెట్టు-కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

# పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబం

(మొదటి తరువాయి)

తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

(మొదటి తరువాయి)

ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు.

# నేడు ఏపీ ఇంటర్ ఫలితాల ప్రకటన

(మొదటి తరువాయి)

వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాగింది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు.

# టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

## బీఆర్ఎస్ సభకు అనుమతిపై 17లో గా తేల్చండి

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు జీపీ తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ కోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

(మొదటి తరువాయి)

ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

(మొదటి తరువాయి)

పలు కీలక ప్రాంతాల గుండా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైస్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్‌పేట రోడ్, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపిరీయల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ లఫై ఓవర్, ప్రకాశ్ నగర్ లఫై ఓవర్, పారడైజ్‌లఫై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు- చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సొంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

## భారత్,చైనా సుంకాల గొడవ

(మొదటి తరువాయి)

తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వానేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగాఅధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు. కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో- అమెరికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చితి నెలకొందన్నారు. కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావరణం నెలకొనడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయిందన్నారు. అయితే, యుఎస్-చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్ర వచ్చిన తర్వాత అమెరికా- చైనా మధ్య తీవ్రమైన పోటీ- ఉండేది.. ఆ పోటీ-లో మేము చిక్కుకు పోయామన్నారు.. కాగా, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమస్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

-సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే

-డాక్టర్ మధుపాక ఎల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11,(తరంగాలు)**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బాల్యంలో అనుభవించిన దుర్భర జీవితం అంటరానితనం,19వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కుల తత్వపు కోరల్లో చిక్కి సెల్యమైపోతున్న అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాన్ని బోధించి అగ్రకుల దోపిడి వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను సామాజిక విప్లవం దిశగా మేల్కొల్పిన తొలి సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి అన్నారు,ఈ దేశంలో స్త్రీ విద్యకు అంకురార్పణ చేసిన వ్యక్తి పూలే, మొదటిసారి స్త్రీలకు పాఠశాలలు నెలకొల్పి తన భార్య అయిన సావిత్రిబాయి పూలేను దేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దాడు, కరుడుగట్టిన సామాజిక కట్టుబాట్లను తీవ్రంగా వ్యతిరేకించి వాటి నిర్మూలనకు జీవితమంతా పరితపించాడు, కావున జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకొని పులె అందించిన అపార జ్ఞాన ఉద్యమ వారసత్వంలో చైతన్యయుతంగా ముందుకు తీసుకువెళ్లి సామాజిక, రాజకీయ ఉద్యమాన్ని పునర్ నిర్మించాల్సిన చారిత్రాత్మక కర్తవ్యం మన అందరి పైన ఉందని ఆత్మ పూలే ఆశయాలను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ సమాజాన్ని చైతన్య పరచాలన్నారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాడల రవీందర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్ కుమార్,యాడాల జగపతి, జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ బాబు, మాదారపు మాణిక్యం, మునిగాల వెంకన్న, మేకల ప్రవీణ్,కలకోట్ల ప్రతాప్,పోలె పాక యాదగిరి ప్రసాద్ సామాజిక ఉద్యమకారులు ఎల్ ఐ సి వెంకన్న తదితరులు పాల్గొనీ ఘన నివాళులర్పించడం జరిగింది.

# గిర్ని తండాలో పోషణ పక్షం..





**కేసముద్రం, ఏప్రిల్ 11, (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ గిర్ని తండా ఐసిడిఎస్ పోషణ పక్షోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు వేసిన చార్టులు ఆకట్టుకున్నాయి. గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రుల తో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడి టీచర్స్ ఎస్ రమాదేవి కవిత పోషకాలతో కూడిన ఆహారంతో ఆరోగ్యం చేకూరుతుందన్నారు.ఆకుకూరలు, కూరగాయలు,పప్పులు గుడ్లు ఆయా కాలాలలో లభించే పండ్లలో ఎక్కువ పోషకాలు ఉంటాయని నిత్యజీవితంలో వాటిని ఆహారంగా తీసుకోవాలన్నారు.అ గృహాలతో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.కార్యక్రమంలో సంతోష్ కుమార్ జగన్ సిఆర్పి సుల్తానా అంగన్వాడి టీచర్లు ఎస్ రమాదేవి కవిత. తల్లులు విజయ, అంజలి, లక్ష్మి, మంగమ్మ,గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకి ఉప్పల వెంకటేష్ కు ఆహ్వానం



**కల్వకుర్తి.ఏప్రిల్ 11 తరంగాలు ప్రతినిధి**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి కల్వకుర్తి మండలంలోని గుంటూరు గ్రామంలో ఈనెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణకు అతిథులుగా రావాల్సిందిగా ఆహ్వానించిన గ్రామ ప్రజలుమాజీఎంపీటీసీరామచంద్రయ్య, శ్యామ్ రెడ్డి, నాగేంద్రం ,మహేష్, నరసింహ, శేఖర్ ,పరశురాములు, రాజేందర్ హైదరాబాదులోని ఉప్పల వెంకటేష్ ఇంటికి వెళ్లి ఆహ్వానించడం జరిగింది.

## జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించాలి.



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు):**

సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కృషిచేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలని జాఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం మోడల్ స్కూల్లో శుక్రవారం ఘనంగా జరిగింది. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్య కోసం జ్యోతిరావు కృషి చేశారన్నారు. బాలికల విద్య కోసం, వితంతువుల కోసం, అనాధ శిశువుల కోసం విద్యాలయాలు, శరణాలయాలు నిర్మించారని పేర్కొన్నారు. సత్య శోధక సమాజం ఏర్పాటు చేసి సామాజిక అంతరాలను, మూఢ విశ్వాసాలను నిర్మూలించడానికి కృషి చేశారన్నారు. విద్యార్థులు అంతా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు):**

స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ఇటీవలి కాలంలో అనారోగ్యానికి గురైన నక్క రామచెంద్రుకీ 56000రూపాయంలు, మహమ్మద్ నాజీమా 38000రూపాయల విలువగల చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందచేయడం జరిగిందీ ఈ చెక్కులను కడియం శ్రీహరి సహకారంతో అన్నం బ్రహ్మారెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఇప్పించడం జరిగిందీ వారికీ వారు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగిందీ.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పాక్స్ చైర్మన్ , మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మెన్ లు, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పీటీసీ లు, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, మండల ముఖ్య నాయకులు పాత్రికేయ మిత్రులు కడియంఅభిమానులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు

# రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి






మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్...

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్...



**కేసముద్రం, ఏప్రిల్ 11, (తరంగాలు)**

ఈ నెల 27న వరంగల్ ఎలకతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి మహబూబాబాద్ నియోజకవర్గ కేసముద్రం మండలం లోని సమన్వయ సమావేశంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు దిశానిర్దేశం చేసినమహబూబాబాద్ మాజీశాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్ని వర్గాల ప్రజలకు సమన్వయంగా ఫలాలు అందజేశారని ముఖ్యంగా రైతులకు ఏ రోజు నీరు లేక పంటలు ఎండిందే లేదని అన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ఎన్నో ప్రజలను ప్రాలోబా పెట్టే సాధ్యం కానటువంటి హామీలు ఇచ్చారని వాటిని నేటికీ ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయలేకపోయారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం అన్నారని నేటి వరకు ఏ ఒక్క ఆడబిడ్డకు తులం బంగారం కాదు కదా గ్రాము బంగారం కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. ప్రజలు మార్పు కోరుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో ఇస్తానని ఆశ చూపిందని అవి నమ్మి ప్రజలు మోసపోయారని ప్రజలు ఇప్పటికైనా గమనిస్తున్నారని అన్నారు. నేడు రైతులు నీళ్లు లేక పంటలు ఎండిపోయి నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని కెసిఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు పొలం ఎండింది లేదని రైతులకు కేసీఆర్ పాలనలో మేలు జరిగిందని అన్నారు. మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని ప్రజలు మరల కెసిఆర్ ప్రభుత్వం వైపే ముగ్గు చూపుతున్నారని అన్నారు. మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పార్టీ కోసం కష్టపడ్డారని ఈనెల 27న వరంగల్ ఎలుక కుర్తి లో జరగబోయే రజతోత్సవ మహాసభకు ఆనాడు పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసే నా అటువంటి కార్యకర్తలు నాయకులు అందరూ మహాసభకు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేసముద్రం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వొలం చంద్రమోహన్ మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, జాటోత్ హరీష్ నాయక్, మహేందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న , సాయి కృష్ణ భారాస మండల పార్టీ ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యస్ యఫ్ ఐ జనగామ జిల్లా నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా యాకన్న రాథోడ్ ఏకగ్రీవ ఎన్నిక



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు):**

భారత విద్యార్థి ఫెడరేషన్ జనగామ జిల్లా నాలుగో మహాసభల సందర్భంగా జిల్లా నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా యాకన్న రాథోడ్ ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ జనగామ జిల్లా లో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో తన వంతు కృషి చేస్తానాని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే ఆశయాల సాధన లో ముందుకు సాగుతామని అదేవిధంగా ఈ మహాసభల సందర్భంగా భవిష్యత్తు కర్తవ్యాల పై తీర్మానం తీసుకోవడం జరిగింది. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి విద్యారంగానికి బడ్జెట్ లో 30% శాతం నిధులు కేటాయించాలి..కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి.ప్రవేట్ విద్యా సంస్థలలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలి..ప్రభుత్వ విద్య సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి ..జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ ని ఏర్పాటు చేయాలి .స్టేషన్గన్పూర్ పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలాలూ ఏర్పాటు చేయాలి..జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరియు నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి..ప్రతి మండలానికి పర్మినెంట్ ఎంఈఓ పోస్టులను నియమించాలి.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించలి బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి. రాబోయే రోజులలో జఫర్గడ్ మండల కేంద్రాల్లో విద్యార్థుల సమస్యల మీద ఉద్యమాలు చేయడానికి సిద్ధం గా ఉన్నానని అన్నారు.

## ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగవు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని తాజా మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. నియోజకవర్గానికి సాగునీరు అందించే విషయంలో కావాలని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని నియోజకవర్గంలో 120 చెరువులు నింపిన ఘనత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చెందుతుందని గత 65 రోజులుగా కొలనుపాక వాగు ద్వారా అనేక గ్రామాలకు నీరు అందించడంతో వరి చెన్లు పచ్చగా ఉన్నాయని ఇది చూసి ఓర్వలేకే కొలనపాకలో ఐకెపి సెంటర్ ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేతో స్థానిక టిఆర్ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారని దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ శాఖ అధ్యక్షులు మేకల ఉపేందర్,కొలనుపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజెందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు , వర్కింగ్ ప్రెసిడెంట్ సొంటేం మహేష్ ,పార్టీ నాయకులు గాదె సోమిరెడ్డి ,మామిడాల నరసింహులు,అశోక్ ,రమేష్ , జూకంటి శ్రీను ,ఒగ్గు సంపత్, ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్,ఎన్ఎస్యూఐ అధ్యక్షులు గంధమల్ల నవీన్ , యువజన కాంగ్రెస్ నాయకులు , అశోక్ , వర్దేశ్ మహేష్, మంగల్ పల్లి భారత్, దేగల చందు ,ఉదరి శ్రీకాంత్,బైరి మహేష్ ,భాను తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు
# పూలే జయంతి వేడుకలు



**కేసముద్రం, ఏప్రిల్ 11, (తరంగాలు)**
జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కేసముద్రం మండల కేంద్రంలో ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడు సత్యశోధక సమాజ్ వ్యవస్థాపకుడు ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దయాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వసంతరావు, ఎండీ అయుబ్ ఖాన్,పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ గాంధసిరి వెంకన్న,దామరకొండ ప్రవీణ్,పోలేపల్లి వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,పోకల శ్రీనివాస్, ఎండీ తజొద్దీన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న,తరాల సుధాకర్,ఎండీ రషీద్ ఖాన్, కనుకుల రాంబాబు, గుండు గోపాల్ ,సారయ్య, ఎలేందర్,శేఖర్ రెడ్డి,మద్ది శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న,బన్నిశెట్టి వెంకటేష్, షేక్ ముజ్జు,ఆంగోత్ బాల,వెంకన్న, మల్లయ్య,ప్రభు, బాల్మోహన్,శ్రీను,అనిల్, అరుణ్,హరి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల నవీన్ కు ఘనంగా నివాళులర్పించిన.

**మాజీ ఎంపీపీ. ( మాజీ సిడిసి చైర్మన్ )జూకూరు గోపాలరావు.**



**పాలేరు ఆర్సీ 11ఎప్రిల్(తరంగాలు).**
కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామానికి చెందిన బత్తుల నవీన్ గత కొంతకాలంగా జుమోటో కంపెనీలో సేల్స్ మ్యాన్ గా పనిచేస్తున్నాడు గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ కిమ్స్ కి తరలించగా ,చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కావటం జరిగింది. వెంటనే అతను అవయవాలను దానం చేయడం జరిగింది .ఈరోజు పెరిక సింగారం గ్రామంలో బత్తుల నవీన్ కు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్నేహితులు, బంధువులు, ఘనంగా నివాళులర్పించారు. పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరు గోపాలరావు, జుమోటో కంపెనీ మేనేజర్ యాసీన్ లక్ష్మీనారాయణ, కందునూరు, ఏడుకొండలు, నరేష్ ,వీరబాబు, కుంచాల గోవర్ధన్ వల్లపు వెంకటేశ్వర్లు, బండారు శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
సంఘసంస్కర్త, బలహీన వర్గాల భవితకు మార్గదర్శి జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం ఆలేరు కోర్టులో ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తుంగ హరికృష్ణ, సీసా శ్రీనివాస్, కల్లూరి సిద్ధులు, గొట్టిపాముల సాయి కృష్ణ, బి హనుమంతు, పి రవికుమార్, గ్యార పోశెట్టి, నాయకం రమేష్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ తీరు సరికాదు,తక్షణమే డిఏలు పిఆర్సి అమలయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలి.

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**



**కేసముద్రం, ఏప్రిల్ 11, (తరంగాలు)**
పెరుగుతున్న ధరలకు అనుగుణంగానే డిఏలు, ఐదేళ్ల కు ఒకసారి పిఆర్సి ఇవ్వాలని పోరాడి తెచ్చుకున్న హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. ఏ సమయానికి ఏది ఇవ్వాలో అది ఇవ్వకుండా ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు .ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమేనని వీరికి సకాలంలో రావాల్సినవి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు .గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల వ్యవహరించిన తీరు దారుణమని , గత ప్రభుత్వం కంటే ఈ ప్రజా ప్రభుత్వం కొంత మెరుగని అనిపించినా ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు .పెండింగ్ బిల్లులను , జిపిఎఫ్ సొమ్ముని అడిగిన వెంటనే చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జూలై 2023 నుండి అమలు కావలసిన పిఆర్సి నీ ఇప్పటికైనా ఇవ్వడానికి ప్రభుత్వం చేస్తున్న కనీస ప్రయత్నాలు కూడా ఏమీ లేవని ,ఇంత నిర్లక్ష్యం గా వివరించడం ఉద్యోగులను ఒకంత విస్మయానికి గురి చేస్తుందన్నారు. బాధ్యత ప్రకారం ఇవ్వాల్సిన సొమ్ముకి డబ్బులు రావు కానీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఉచిత హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వాలు పరుగులు తీస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాలని సాధ్యమైనంత త్వరగా పిఆర్సి అమలు చేసేలా తగిన ప్రణాళికలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, మోహనకృష్ణ, సీనియర్ నాయకులు కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ ,అప్పాల నాగరాజు , బండారు హరికృష్ణ , దండం గోపి ,కృష్ణ ,చాపర్తి స్వరూప ,మంద శ్రీదేవి , రమాదేవి, నరసింహస్వామి, సురేష్,భూక్య శ్రీను, బీజాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులు..

**-ప్రధానోపాధ్యాయుల సంప్రదిస్తే సమాధానం దాటవేత**
**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై గ్రామస్తుల ఆగ్రహం**
**-పట్టించుకోని ఉన్నతాధికారులు**



**కేసముద్రం ఏప్రిల్ 11 (తరంగాలు)**
కేసముద్రం గ్రామ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతిరోజు ఆలస్యంగా వస్తున్నారని మీడియాకు సమాచారం ఇవ్వగా ,శుక్రవారం పాఠశాలకు వెళ్లిన మీడియా 8:30 నిమిషాల తర్వాత నెమ్మదిగా పాఠశాలకు చేరుకున్న ఏడుగురు ఉపాధ్యాయులను నిలదీయడం జరిగింది. ఇంటి పూట బడులు ప్రారంభమైన నాటి నుండి వరంగల్ కాజీపేట నుండి అప్ అండ్ డౌన్ చేస్తున్న కేసముద్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పుష్ పుల్ తో రావడం వల్ల ఆ ట్రైన్ ఎంత ఆలస్యం అయితే అంత ఆలస్యంగా వస్తారని ,ట్రైన్ ఏ రోజు కూడా 8 గంటలకంటే ముందు కేసముద్రం స్టేషన్ కి వచ్చిన సందర్భాలు లేవని , దిగిన తర్వాత అక్కడ నుంచి ఆటో , బైక్లపై ప్రయాణించి వారి పాఠశాలకు చేరుకునేసరికి నలభై నిమిషాలు లేదా అంతకు పైనే తప్ప ముందు రాలేదని , ఉదయం ఏడు గంటల యాభై నిమిషాలకు ప్రార్థన సమయానికి రావాల్సిన ఉపాధ్యాయులు ఇలా రోజు 40 నిమిషాలు ఆలస్యంగా రావడం ఎంతవరకు సబబు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులకు విద్యా విద్యాబుద్ధులతోపాటు క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులే క్రమశిక్షణ పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని విమర్శిస్తున్నారు . ఇంత జరుగుతున్నా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానీ ఉన్నతాధికారులు గాని చూసి చూడనట్టు వ్యవహరించడం ఏంటని మండిపడుతున్నారు .వీరి వ్యవహారం పై గ్రామస్తులు మీడియాను సంప్రదించగా, మీడియా పాఠశాలకు వెళ్లి పలుమార్లు హెచ్చరించినా వారి తీరు మార్చుకుంటలేరు. ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రామ్ నరసయ్య,ను సంప్రదిస్తే పొంతన లేని సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**పూలమాల వేసి నివాళులు అర్పించిన తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



**11ఎప్రిల్(తరంగాలు).**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శుక్రవారం రోజున మహనీయులు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని జగదపూర్ చౌరస్తాలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన భువనగిరి అభివృద్ధి ప్రదాత తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ రైతు సమన్వయ కమిటీ చైర్మన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు మరియు పట్టణ కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
ఏఐసీసీ , పీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు తుర్కపల్లి మండలంలోని కొండాపూర్,వాసాలమర్రి గ్రామాలలో పాద యాత్రలో పాల్గొన్న ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, తదితర విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలో శుక్రవారం రోజున బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్లెంకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు రాయగిరి బాలకృష్ణ, అజ్మీర్ విజయ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రహీం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం




**అచ్చంపేటఏప్రిల్ 10 తరంగాలు ప్రతినిధి**
అచ్చంపేట కొత్త బస్టాండ్ ఈరోజు విపరీతంగా ఎండలు దృష్టిలో పెట్టుకొని పల్లెటూర్ల నుండి విచ్చేస్తున్న ప్రజలకు దృష్టిలో ఉంచుకొని రాం రహీం లోపల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి చలివేంద్ర సేవలు రామ్ రహీంలోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలోచలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది ముఖ్య అతిథులుగా పురపాలక చైర్మన్ పాటి శ్రీనివాసులు మరియు మాజీ ఎంపీపీ రామనాథం విచ్చేసి రిబ్బెన కట్ చేయడం జరిగినది.మంచి ఆలోచన బాటసారులకు చల్లటి నీళ్లు తాగుతున్నందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ మహబూబ్ అలీ. ఉపాధ్యక్షులు ఉస్మాన్. వెంకటేష్. గౌరవ అధ్యక్షులు ఆశు.కాజ. ప్రధాన కార్యదర్శి శంకర్. కోశాధికారి అఖిల్. ముఖ్య సలహాదారులు ముస్తాక్. శ్రీనివాసచారి.చందు. జహంగీర్.బురాన్. హరి సింగ్. కాజా. నిరంజన్.శివ.చాందు. షౌకత్. అశోక్. లక్ష్మయ్య. అజ్జు. ఎండి అజ్జు. మీడియా ఇంచార్జ్ అన్వర్. తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper

# అన్ని వర్గాల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కడియం







**-వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**
**-ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమాన్ని ఆపేది లేదు**



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు):** మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబందించిన 68 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 68లక్షల 07వేల 888రూపాయల విలువగల చెక్కులను అలాగే 26మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 07లక్షల 68వేల 500రూపాయల విలువగల చెక్కులను మొత్తం 94మంది లబ్ధిదారులకు 75లక్షల 76వేల 388 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగానే సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు మద్దతు ధరతో పాటు అదనంగా 500బోనస్ అందిస్తోందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని, రైతులు తమ పంటను అమ్మిన రెండు మూడు రోజులలో డబ్బులు అందే విధంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా పేదలకు సంక్షేమ పథకాలు ఆపకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ మార్కెట్ ఛైర్మెన్లు బిక్షపతి, రాజు, నాయకులు, మోహన్ రావు, శ్రీనివాస్, సుధాకర్ బాబు, నర్సింగం, అశోక్, శ్రీను, మొగిలి, సురేష్నాయక్, ఇల్లందుల బాబు, రమేష్ గౌడ్, పెద్దిరెడ్డి, శివయ్య, జ్యోతి యాకయ్య,రాజు అధికారులు,ఎం ఆర్ ఓ శంకరయ్య, ఎంపీడీఓ, సుమన్, డిటి అనిల్ బాబు, ఆర్ ఐ,మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించడం జరిగింది. అధికారులు ఇచ్చిన వివరాల ప్రకారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో 7 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొక్క అంగన్వాడి కేంద్రంలో ఐదు నుంచి ఆరుగురు పిల్లలు ఉన్నారని వివరణ ఇచ్చినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి వసతి , ఏఎన్ఎంల కొరత మరియు కరెంటు పోయిన తర్వాత ఇన్వవర్టర్ సౌకర్యం లేదని వివరణ ఇచ్చినారు. ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బిలి ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు లోడి వెంకటయ్య,షబ్నంవిస్ నరసింహారావు, బిజెపి నాయకులు బొజ్జ పవన్, సూర్య, ఎలిమినేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గావ్ బస్తీ చలో అభియాన్ కార్యక్రమం

**పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శుక్రవారం రోజున బిజెపి తలపెట్టిన గావ్ బస్తీ చలో అభియాన్ లో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు. వారు కొలనుపాక గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు కార్యకర్తలతో కలిసి వీధి వీధి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులకు సన్మానం చేశారు.దేశం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, దేశంలో 370 ఆర్టికల్ రద్దు, మరియు వక్ఫ్ బోర్డ్ ను రద్దు చేసి దేశంలో మచ్చలేని నాయకుడిగా ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ వైపు రాబోవు రోజుల్లో తెలంగాణ ప్రజలు చూస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి అన్నారు.

## జ్యోతిరావు పూలే 198వ జయంతి

**పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండు ఆవరణలో ఉన్న ఆ మహానీయుడి విగ్రహానికీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మహాత్మ జ్యోతిరావ్ పూలే 198 వ జయంతి సందర్భంగా విగ్రహానికీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి,నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర జన్మదినం సందర్భంగా ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రోజున ముత్తిరెడ్డిగూడెం అయ్యప్ప సేవా సమాజం కమిటీ ఆద్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మోహన్ దాస్ గురు స్వామి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డిగూడెం అయ్యప్ప సేవ సమాజం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామంలో శుక్రవారం రోజు ఉదయం 7:30 నిమిషాలకు గీత వృత్తిలో భాగంగా తాళ్లు ఎక్కుతుండగా దూడల ఆంజనేయులు గౌడ్ తండ్రి చంద్రయ్య వయస్సు (45) తాటి చెట్టుపై నుండి పడడం జరిగింది. కాలువిరిగి వెన్నుముకకు చాతికి తీవ్ర గాయాలు అవడంతో హుటా హుటిన ఆలేరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి గౌడజన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకులు హాస్పిటల్ కి వెళ్లి ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబం అయిన ఆంజనేయులుగౌడ్ కుటుంబాన్ని కాంగ్రెస్ గవర్నమెంట్ అన్ని విధాల ఆదుకోవాల్సిందిగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆయన అన్నారు.

## పోషణ పక్షం పై అవగాహన ర్యాలీ

**అంగన్ వాడి టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహణ.**



**గణపురం, ఏప్రిల్ 11 తరంగాలు:** గణపురం మండల కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఒకటి, ఐదు, నాలుగు అంగన్వాడి కేంద్రాల టీచర్లు దేవకమ్మ ఎన్ వి రమణ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు తల్లులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్షాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు ,తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం రోజు మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఆలేరు మున్సిపల్ మాజీ చేర్మెన్ వస్పరి శంకరయ్య మరియు ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి శంకర్ ,పార్టీ సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్, ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ మొరిగాడి వెంకటేశ్వర్లు,గొర్ల మేకల పెంపకం దారుల జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ పంతం కృష్ణ ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు సరాబ్ సంతోష్,దయ్యాల సంపత్, సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు సుదీర్, ఎస్సీ విభాగం పట్టణ అధ్యక్షులు బెదరకోట దుర్గేష్, రైతు విభాగం ఆలేరు పట్టణ అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, సీనియర్ నాయకులు చీమ్మి శివమల్లు, వస్పరి రవి, చింతకింది వెంకటేష్,మైనారిటీ నాయకులు ఎండీ ఫయాజ్, టీంకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు పార్టీ తలపెట్టిన జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమం




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 11వ,12 వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై భీమ్ , జై బాపు , జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడాలని మరియు కాపాడుకోవాలని ప్రమాణం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం ఏ ఎజాస్ , సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి , 12 వ వార్డు కంటేస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ ఎండీ జైనొద్దిన్, 1 వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి , ఓబీసీ రాష్ట్ర నాయకులు ఎగ్గిడి శ్రీశైలం , కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్ , ఆలేటి అనిల్ , ఎగ్గిడి మల్లయ్య , ఎండీ ఖలీల్, జెట్ట సిద్ధులు, ఆలేటి పాండు , ఎండీ రఫీక్, ఎండీ గౌస్ ,జూకంటి ఉప్పలయ్య , జూకంటి సంపత్ , బుడిగె సిద్దులు , కలకుంట్ల లోకేష్ , కాసుల భాస్కర్ , ఎండీ జలీల్ , వెళ్ళ నవీన్ ,ఎండీ జావిద్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి 45 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాలలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకున్న బిజెపి నేతలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం జాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు లేబర్ ఇన్సూరెన్స్ , పిఎం కిసాన్ సమ్మన్ నిది , కరోనా కష్ట కాలం నుండి 2027 వరకు ఇస్తున్న ఉచిత రేషన్, వడ్లకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోది ఇస్తున్న నిధుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి, మండల కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు శేఖర్ రెడ్డి, జాల గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల శ్రీశైలం, మునిగంటి వెంకటేష్, పిట్టల పోచయ్య గుర్రాల కనకయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మసాన్ పల్లి గ్రామంలొ గురువారం రోజున మరణించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకునూరి యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు గ్రామంలో ఇటీవల మరణించిన పాలడుగు బుచ్చమ్మ, అచ్చయ్య కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట మందడి రామకృష్ణ రెడ్డి,ఎండీ ఖలీల్, సుధాకర్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ ,బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## గూడ మధు విగ్రహా ఆవిష్కరణ

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ బీఆర్ఎస్వీ నాయకుడు కీర్తి శేషులు గూడా మధు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలొ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ రెడ్డి , మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ గడ్డమిది పాండరి , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండీ ఖలీల్, బిఆర్ఎస్,బిఆర్ఎస్వీ, నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావ్ పూలే- చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి

### ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మాజ్యోతీ రావ్ పూలే 198వ జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం కేంద్రంలో ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావ్ పూలే 198 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు-ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులతో కలసి మాట్లాడుతూ భారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించిన వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు, నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని కొనియాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావ్ పూలే మరణానంతరం జన్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలే పోరాటాల గూర్చి తెలుసుకొని పూలేనే తన గురువుగా స్వీకరించాడని అన్నారు. సమాజంలో రుగత్మలు తొలగడానికి తమ జీవితం మొత్తం దార పోసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే - చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపుతులకు భారత రత్న ఇవ్వాలని కోరడం జరిగింది. ఆ మహనీయులు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ,యస్సీ, యస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు,ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బోడ స్వామి మాల,మామిడి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలపహాడ్ చంద్రా రెడ్డి, గట్టు శేఖర్ మాదిగ, మామిడి అనిల్ మాదిగ,ఎలాగందుల విజయ్ పద్మ శాలీ, బెజ్జరబోయిన మహేష్ ముదిరాజ్, శిగ మల్లేష్ గౌడ్, వనం మధు ఎరుకల, మహమ్మద్ శానూర్,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి ఏప్రిల్ 11.తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దేశ మొదటి సంఘసంస్కర్తగా, దేశంలో ఉన్న అసమానతలను తొలగించడం కోసం విద్యాను ప్రధానమైన ఆయుధంగా భావించి బడుగు బలహీన వర్గాలకు విద్యనుఆయుధంగా అందించిన మహనీయుడని కొనియాడారు. భారత దేశంలో స్త్రీలను వంటగదికే అంకితం చేసిన మనువాద కుట్ర నుంచి విముక్తి కలిగించే ఆయుధంగా విద్యను అందించడం కోసం సావిత్రిబాయి పూలేను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పార్టీలకు అతీతంగా కుల సంఘాలకు అతీతంగానిర్వహించుకోవడం చాలా సంతోషకరమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వివిధ కులా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభి సాయి దత్త ట్రస్టులో శబరిమల అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** శబరిమల అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి మేడిపల్లి వారి ఆధ్వర్యంలో బాబు గురు స్వామి మార్గదర్శకంలో అభి సాయి దత్త ట్రస్టులోని 40 మంది అనాధ పిల్లలతో కలిసి అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాధ పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు మరియు నోట్ బుక్స్, పెన్స్ అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్ కుమార్,లింగస్వామి, రాము శేఖర్ రెడ్డి నగేష్, నాగరాజు భాను సాయి సత్యనారాయణ భరత్ సురేశ్ రవికిరణ్ రమేష్,శ్రీకాంత్,అరవింద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కాంగ్రెసు పార్టీ ఆఫీసు వద్ద శుక్రవారం రోజున మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపిన గొప్ప సంఘ సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య భాస్కర్, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల నాయకులు కట్టెకోలా హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య , తండ శ్రీశైలం , పరకాల అంజయ్య, బోడిగే నర్సింహా,బంటు నర్సింహా, బొంత అంజయ్య,మురారిశెట్టి సురేష్, చిత్తర్ల అనిల్, అంబటి కిరణ్,రంగ పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ బొమ్మ నుంచి యాదగిరిపల్లి వరకు ఉన్న రోడ్డును మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వినతిపత్రం



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని శుక్రవారం రోజున కలవడం జరిగింది. గాంధీ బొమ్మ నుండి యాదగిరిపల్లి వరకు ఉన్న రోడ్డుని త్వరగా మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ఐలయ్య స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రెండు రోజులలో రోడ్డు పనులు ప్రారంభించాలని ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సరైన న్యాయం చెయ్యలని అక్కడ యాదగిరిపల్లిలో దుమ్ము వల్ల చాలా ఇబ్బంది కలుగుతుందని వ్యాపారాలు జరగడంలేదని షాపులలో దుమ్ము పేరుకు పోతుందని మరియు ఆ దుమ్ము దులి కడుపులోకి వెళ్లి అక్కడ ఉన్న వారికి ఇబ్బంది కలుగుతుందని ఏఈ తోటి మాట్లాడడం జరిగింది. రెండు రోజులలో కొబ్బరికాయ కొట్టి రోడ్డు ప్రారంభించాలని పై అధికారికి ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. యాదగిరిపల్లి సమస్యపట్ల అధికారులతో సమస్యను పరిష్కారం చేసే విదంగా మాట్లాడిన ఐలయ్యకి యాదగిరిపల్లి అందరి తరుపున మేము వినతి పత్రం ఇవ్వగానే స్పందించి మా సమస్య పట్ల పై అధికారులతో మాట్లాడినందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు, బరిగే రామచందర్, గుడ్ల నరేష్ కుమార్, ఆకుల గణేష్, బూడిద భాస్కర్, బూడిద మధు, మోత్కుపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మహాత్మ జ్యోతి బా ఫూలే
# 199 వ జయంతి వేడుకలు





**మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్, ఏ బి ఎస్ ఎఫ్, ఎంహెచ్పి ఎస్సీ, ఎస్టీ, బీసీ,సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**

సామాజిక విప్లవకారుడు దేశం గర్వించే మహనీయుడు "జ్యోతిబాపూలే 199 వ, జయంతి" సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు బైపాస్ రోడ్ పూలే జంక్షన్ లో మహానీయుడు క్రాంతి జ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్య అతిథులు సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు, మహబూబాబాద్ అర్బన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మహబూబాబాద్ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, న్యాయవాధి దర్శనం రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, బానోత్ రవికుమార్, మందుల రఘు, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ బాధ్యులు గోవర్ధన్,ఉప్పలయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, మాజీ వార్డ్ కౌన్సిలర్ మార్నేని రఘు,కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపురు యాకయ్య, దుడ్డేల రామ్మూర్తి, టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మండ విక్రం గౌడ్ , సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి రాజన్న,ఎల్ఐసి ఏజెంట్ తీగల రాజేందర్, మెడికల్ రవి, పరంధామయ్య, ఎల్లయ్య, అజయ్ తథితరులతో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అసమానతలు తొలిగి అంటరానితనం, నిరక్షరాస్యత నుంచి అందరికీ విముక్తి కలిగించి అక్షరాస్యత కోసం తపించిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే 'ప్రాచీన యుగంలో బుద్దుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు' అని భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని పూలే సూచించారని ఆ సూచనను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనస్పూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని ఆయన అన్నారని భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారని తల్లితండ్రులు గోవిందరావు ఫూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు ఫూలే. మాలి కులంలో పుట్టిన ఫూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య కులాల అహంకరానికి గురయ్యారని పీష్వాల పాలనాకాలమదని క్రింది కులాల పిల్లలు కేవలం పశువులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారని మట్టిపనులు చేసేవారని ఫూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారని పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చిందని జ్యోతిరావు ఫూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారని ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారని ఇది సహించలేని కొన్ని కులాలవారు ఫూలే కుటుంబంపై దాడి చేశారని శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారని వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన ఫూలే తండ్రి చదువుని మద్యలో మాన్పించారని అవి బాల్యవివాహపు రోజులు పదమూడు సంవత్సరాల వయస్సులో ఫూలే సావిత్రిబాయిని వివాహం చేసుకున్నారని వివాహానంతరం ఫూలే తన చదువును కొనసాగించారని ఆ రోజుల్లో ఒక ఆధిపత్య కుల వివాహానికి ఫూలే వెళ్లారని ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య కులపెద్దలు పెద్ద యాగి చేశారని ఫూలే రాకతో తమ కులం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారని ఈ విషయం జ్యోతిరావు ఫూలే అవమానంగా భావించారు.

మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి ఫూలే స్ఫూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు ఫూలే గ్రహించారని ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు ఫూలే సంకల్పించారని శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని ఫూలే పిలుపునిచ్చారని పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారని సావిత్రిభాయి ఫూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు. మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు ఫూలే కుటుంబం పట్ల కొన్ని కులాలవారు పలు ఆంక్షలు విధించారు. అయిన ఫూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాసాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు ఫూలేని ఘనంగా సన్మానించారు.పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. 'రైతు కోరడా' అనేది పూలే మరో గ్రంథం. "శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారని పూలే మహాశయుడు వివరించారు.'సత్యశోధక సమాజాన్ని' అనే సంస్థను స్తాపించి సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు పూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అధర్స, స్ఫూర్తిదాయక గ్రంథం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు పూలే జీవితం, కృషి నుంచి స్ఫూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతా విలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో పూలే జీవితాన్ని పాఠ్యాంశ్యము గా ఉంచాలని ఫులేవాదులు కోరుతున్నారు. పూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సామజిక సాధికారత దినోస్తవంగా' ప్రకటించి సెలవు దినంగా ప్రకటించి అధికారికంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదినాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు 'రాష్ట్రపిత'గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు 'మహాత్ముడని' తమ మనసుల్లో నిలుపుకున్నారని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మరియు కొలనుపాక , మందనపల్లి , మూటకొండూర్ మండలంలోని అమ్మనబోలు , చందేపల్లి మొదలగు గ్రామాలలో పిఎసిఎస్ , ఎఫ్పీఓల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మరియు ఎఎంసి డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, అధికారులు , ఎఫ్పీఓ ఇంచార్జీలు, నాయకులు , రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు జడల యశిల్ గౌడ్

**జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాయికృష్ణ విధ్యుత్ పమాదానానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యాశిల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సాయికృష్ణ కుటుంబ సభ్యులకు తనవంతు ఆర్థిక సహాయంగా 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల దేవెందర్ గౌడ్, చుక్క శ్రావణ్, చుక్క సురేందర్, చుక్క చిన్న, చుక్క గణేష్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, చింతల రాజేందర్ గౌడ్, వనగంటి భాస్కర్ యాదవ్, చుక్క నాగరాజు, చుక్క సునీల్, బోయ శ్రవణ్, చుక్క హరిబాబు, షేక్ సైదులు, తదితరులు పాల్గోన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరాపూలే

**విద్యావేత్త బండిరాజుల శంకర్**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
అంటరానితనం ఉద్ధృతంగా ఉన్నరోజుల్లో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీరోదాత్తుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత కళావిభాగం కన్వీనర్ బండిరాజుల శంకర్ అన్నారు. జ్యోతిరావు ఫూలే జయంతిని పురస్కరించుకొని ఫూలే విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఫూలే తన సహధర్మచారిణి సావిత్రిబాయి ఫూలేకి చదువు నేర్పి ఆమె అధ్వర్యంలో మహిళా విద్యాలయాలు స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన స్త్రీ అభ్యుదయవాది అని అన్నారు. దంపతులిరువురు అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరు సల్పిన ఆదర్శ దంపతులు వారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక సభ్యులు తరిగొప్పుల రమేశ్, జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, మహదేవుని కృష్ణమూర్తి, సందెన శంకర్, బీజన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల ఇన్ఫోసిస్ క్యాంపస్ సందర్శన.

**పాలేరు ఆర్సీ 11ఎప్రిల్ (తరంగాలు)**

పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ. 60 మంది విద్యార్థులు క్యాంపస్ టు కార్పొరేట్ కనెక్ట్ ప్రోగ్రాం లో భాగంగా టాస్క్ ఆధ్వర్యంలో శుక్రవారం పోచారం లోని ఇన్ఫోసిస్ క్యాంపస్ ని సందర్శించారు. ఈ సందర్శించడం ద్వారా విద్యార్థులకు వాస్తవ ప్రపంచ, ఉపాధిని పెంచడం మరియు సాంకేతికత మరియు సంస్థాగత డైనమిక్స్పై లోతైన అవగాహనను కల్పించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది . విద్యార్థులు ప్రస్తుత టెక్నాలజీ మరియు వాటికి కావాల్సిన శిక్షణ మరయు, నిపుణులతో మాట్లాడడం ద్వారా కార్పొరేట్ లో ఉన్న పనివిధానం. కంపెనీ వాతావరణాన్ని ప్రత్యక్షంగా ఇది పరిశ్రమ సంసిద్ధతను పెంచుతుంది అని మరియు ఐటీ రంగంలో ఉపాధిని పొందే మెరుగైన అవకాశాన్ని పొందవచ్చు అని ఇన్ఫోసిస్ టెక్నికల్ స్టేట్ హెడ్ నివాస్ విద్యార్థులతో జరిగిన చర్చా కార్యక్రమం లో అన్నారు.





ఈ సందర్శనలు ఇన్ఫోసిస్ మరియు ఇతర ఐటీ కంపెనీలు ఎంతో విలువైనవిగా భావించే నైపుణ్యాలు, జ్ఞానం మరియు సాఫ్ట్ స్కిల్స్ గురించి విద్యార్థులకు పూర్తి సమాచారం అందచేస్తాయి. అని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ ఈ సందర్శనలు ఒక పెద్ద సంస్థలోని వివిధ విభాగాలు ఎలా సహకరిస్తాయో ఒక సంగ్రహావలోకనం అందిస్తాయి, ఇది విద్యార్థుల



భవిష్యత్తు కెరీర్లకు విలువైనదిగా ఉంటుంది అని అన్నారు.ఈ సందర్శన లో కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్, కళాశాల సీనియర్ ఫాకల్టీ సతీష్, ఉదయ్ కన్నా, నళిని పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**కేసముద్రం, ఏప్రిల్ 11, ( తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పూలే సెంటర్లో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు జరిపారు.. పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.. మహాత్మ జ్యోతి బాబు పూలే తన జీవితాంతం సామాజిక ఆర్థిక సాంస్కృతిక మరియు రాజకీయ శక్తులను విశ్లేషించడంతో అవిశ్రాంతగా కృషి చేసి పోరాటం చేశారని.. చెప్పుకొచ్చారు.. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, జాటోత్ హరీష్ నాయక్, సట్ల వెంకన్న, కమటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## తుంబూరు దయాకర్ రెడ్డి ని ఆత్మీయంగా అభినందించిన ప్రైవేట్ టీచర్స్,దళిత సంఘాల నేతలు



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 11(తరంగాలు) ఖమ్మం :**
కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన దృష్ట్యా,దానికి రాష్ట్ర గవర్నర్ ఆమోద ముద్ర చేయటాన్ని స్వాగతిస్తూ, శుక్రవారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని ఆత్మీయంగా అభినందిస్తూ,శాలువ కప్పి సన్మానించడం జరిగింది.ఏప్రిల్ 14 వ తారీకున జరిగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని ఈరోజు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలిసి ప్రైవేట్ టీచర్స్ మాదిగ జేఏసీ జిల్లా నాయకులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులుకొరకొప్పు రామారావు,జిల్లా విజయకుమార్, ఆడాం,చౌహన్ డేవిడ్ పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక మంద కొమురమ్మ నగర్ కాలనిలో జ్యోతిరావు 198వ జయంతిని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా దీనికి కందిపాటి బిక్షపతి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆయన భార్య అయిన సావిత్రిబాయి పూలే ఈ దేశంలో అనేక ఉద్యమాలను తీసుకొచ్చి మహిళలు చదువుకోవాలి అని మహిళలకు చదువు చెప్పించడం జరిగింది.సతీసాగమనాన్ని వ్యతిరేకించి మహొత్తరమైన ఉద్యమాన్ని నిర్మించిన మహాయోధుడు జ్యోతిరావు పూలే వీరి సేవలు ఈ దేశానికి ఆదర్శప్రాయంగా ఉన్నాయని ఆయన సేవలను కొనసాగించే విధంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలందరూ ముందు నడవడానికి పిలుపునిస్తున్నాం,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి కంది పాటి బిక్షపతి, ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగపొంగు శ్రీను,మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు గుండెల సరిత,ఎంఎంఎస్ మహిళా జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి,పోలేపంగు జ్యోతి,రాధమ్మ,మౌనిక,అబ్రహం,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులు పరిశీలించిన మాజీ వార్డు కౌన్సిలర్లు

**కెసిఆర్,కేటీఆర్ లు జీవోలు ఇచ్చి నిధులు ఇవ్వకపోయినా మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ ల సహకారంతో అభివృద్ధి పనులు రూపాయల సుమారు 45 లక్షలతో 36 22 వార్డుల్లో చేస్తున్నాం,సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 22వ వార్డు మాజీ కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి మరియు 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ బి నీరజరెడ్డి ధర్మన్న.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో సుమారు 8 లక్షల రూపాయలతో స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ముందు నుండి చీకటి వెంకన్న ఇంటి వరకు మరియు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర నుండి లక్ష్మణ్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులు జరుగుతుండగా స్థానిక 36వ వార్డు ప్రజలతో కలిసి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి మరియు 36వ వార్డు మాజీ కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్నలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు ఇచ్చి కెసిఆర్ కేటీఆర్ లు నిధులు ఇవ్వకుండా వార్డుల్లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ నేడు స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ సహకారంతో సుమారు 45 లక్షల రూపాయలు తో 22 వార్డులో 23వ వార్డులో సీసీ రోడ్లు ఏర్పాటు చేపిస్తున్నట్టు తెలిపారు.22, 36 వార్డుల్లో మెజార్టీగా సిసి రోడ్లు సిసి డ్రైనేజీలు పనులు పూర్తి చేసినట్టు ఈ సందర్భంగా వారు తెలిపారు ఇంకా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు.సందర్భంగా 20 ఏళ్లుగా రోడ్లు లేక ఈ ప్రాంతంలో నేడుసీసీ రోడ్లు వేసి అభివృద్ధి పనులు చేస్తున్నందుకు బి అజయ్ సార్ది రెడ్డి గారిని మరియు బి నీరజారెడ్డి గారిని స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సింగం విష్ణు. చీకటి తిరుమలేష్. మధు. గోవర్ధన్. అరవింద్. దావూద్.ఉప్పలయ్య. సహదేవ్. సలీం. యాకూబ్. లలిత స్టూడియో. వినోద్. నుర కార్తీక్. పెరుగు కుమార్. చింతకుంట్ల వెంకన్న. తండ శ్రీనాథ్ రాజు.వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్. మరియు కాంట్రాక్టర్ ఉప్పలయ్య వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం





**-మహిళ ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం**
**-దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పథకం**
**-ఆధ్యాత్మిక, పర్యటక అభివృద్ధి ప్రాంతంగా శ్రీగుంజేడు ముసలమ్మ దేవాలయం**
**-స్త్రీ, శిశు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**
**-రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ (సీతక్క)**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం అన్నారు, శు క్రవారం మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో రేషన్ కార్డుదారుడు సిరబోయిన క్రాంతి కుమార్, వారి కుటుంబ సభ్యులు పద్మ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, తదితర అధికారులతో కలిసి సీతక్క సన్న బియ్యం భోజనం చేశారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు,ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ఈ సన్న బియ్యం పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ పంపిణీ పథకం, వడ్డీ లేని రుణల ద్వారా మహిళలు వివిధ నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఇప్పపువ్వు ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాల ద్వారా మహిళలకు ప్రతి ఒక్కరికి ఎంతో ఆరోగ్యకరమైన పదార్థాలు తయారు చేయాలని సూచించారు, సోలార్ విద్యుత్ సరఫరా ప్లాంట్, వ్యవసాయ ఆధారిత వ్యాపారులతోపాటు వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించాలన్నారు,కొత్తగూడ మండలం శ్రీ గుంజేడు ముసలమ్మ గ్రామ ఐక్య సంఘానికి 60 లక్షలు, వడ్డీ లేని రుణాలు, 25 కోట్ల బ్యాంకు లింకేజీ, గంగారం మండలానికి 15 లక్షల వడ్డీ లేని రుణాలు, పది కోట్ల బ్యాంకులు లింకేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు,శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రకటించి 50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని, చుట్టుపక్కల అడవిని పెంపొందించాలని, ప్రభుత్వం, ఆలయ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు, ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అంతర్గత రోడ్ల అభివృద్ధి, త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్మాణం, తదితర సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు,గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, మహిళలకు, పౌష్టిక ఆహారం అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషణా పక్షం, కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు,కొత్తగూడ మండలం గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అక్షర అభ్యాసం, అన్నప్రాసం, చేశారు,అనంతరం ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ, గంగారం మండలాలు, జిల్లా అభివృద్ధిపై సంబంధిత అధికారులు పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అటవీ శాఖ అధికారి విశాల్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిడబ్ల్యుఓ ధనమ్మ, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, స్థానిక తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 11(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గావ్ చలో బస్తి చలో కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూర్ బొడ్రాయి వద్ద స్వచ్ఛభారత్ అభియాన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు గ్రామ గ్రామాన బూత్లో వాడవాడలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పార్టీని చేరువ చేస్తూ నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రభుత్వ హాస్టల్స్, ఆసుపత్రులు అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ప్రజల సాధకబాదకాలను తెలుసుకుంటున్నామని, గ్రామాలలో మరియు పట్టణాలలో రాష్ట్ర పరిపాలన జరుగుతుందని ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తే గగోలు పెట్టే ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలను జరపకుండా రాష్ట్రం యొక్క పరిపాలన సాగిస్తూ కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ నిధులు గ్రామ పంచాయతీలకు మునిసిపాలిటీలకు అందకుండా ప్రజా పరిపాలన పడకేసిందని కాబట్టి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి కరోనా సమయం నుండి 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని తమవిగా చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రతి పని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తుందని వివరించారు. ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాలను ఆవిష్కరిస్తున్నామని ప్రజలలో పార్టీ పట్ల పూర్తి ఆదరాభిమానాలు ఉన్నాయని స్థానిక సంస్థలలో పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరుపై నడకే అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ గారు, జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తండ కృష్ణ గౌడ్ గారు, సీనియర్ నాయకులు పీసరి తిరుమలరెడ్డి, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు,బైరపాక స్వామి, ఆలేటి నాగరాజు, బాల్ద నరసింహ, పల్ల జితేందర్ రెడ్డి, భూమండ్ల సతీష్, సుల్తాన్ మహేందర్, శనిగారం ప్రదీప్, రేగు ఉపేందర్, భూమండ్ల మురళి, నారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

## సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన
# భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

ఖమ్మం సీపీ సునీల్ దత్



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 11(తరంగాలు) ఖమ్మం :** సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని, తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ర్యాలీ నిర్వహించే ప్రాంతాల్లో సెక్టార్ ఆఫీసర్లు పర్యటించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు ఎప్పుడు,ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు,సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు,శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ బెట్టింగ్,మోసాలు,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్థానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు. విజుబుల్ పోలీసింగ్ అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందంజలో ఉంచాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి...డాక్టర్ బి.రవి రాథోడ్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** జాతీయ ఆరోగ్యం కార్యక్రమాలను జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం, అసంక్రమిత వ్యాధులు, విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,ట్యూబర్ క్లోసిస్, లెప్రసీ, హెచ్ఐవి ఎయిడ్స్, కార్యక్రమాలను ముందంజలో ఉంచాలని హెల్త్ స్టాఫ్ అందరూ వేసవికాలంలో ప్రతి సెంటర్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ కార్నర్స్ సమకూర్చుకోవాలని, మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు రైతుల ధాన్యంలో తరుగు తీయవద్దు

-అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి
-నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపవద్దు
-రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్







**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 11(తరంగాలు) ఖమ్మం :** యాసంగి పంట కొనుగోలు సమయంలో మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం తరుగు తీయవద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్,కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...యాసంగి పంట కొనుగోలు ఖమ్మం జిల్లాలో ప్రారంభమైందని,జిల్లాలో 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 212 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని,25 కేంద్రాలు కొనుగోలు ప్రారంభించాయని,13 కేంద్రాలలో ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో నమోదు చేశారని తెలిపారు. యాసంగి సీజన్ లో జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం అలాట్మెంట్ చేశామని,కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని అన్నారు. కొన్ని రైస్ మిల్లులలో బస్తాకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని,ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలులేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని,నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యత ప్రమాణాలు లేకుండా ధాన్యం పంపిస్తే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మెమో జారీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లులు నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని, అనవసరంగా తరుగు పేరిట కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో మరోసారి ధాన్యం భద్రపరిచే గోదాం ఖాళీ అవుతాయని, ఎటువంటి ఇబ్బందులు రావని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఏదైనా లోపాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్,జిల్లా సహకార అధికారి గంగాధర్,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.శ్రీలత,మిల్లర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవ మేళ 2025







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో నిర్వహించిన 2025 రైతు మహోత్సవ మేళలో హాజరై ప్రసంగించిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ మానుకోట రైతుల గురించి ప్రస్తావించి, రైతుల కష్టాలపై మాట్లాడారు. ముఖ్య అతిథులుగా హాజరైన లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి,గౌరవ అతిథులుగా హాజరైన కోదండ రెడ్డి (వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్), డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి (ఎమ్మెల్యే నారాయణపేట), శ్రీ మోహిని మోహన్ మిశ్రా (భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి) హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లా రైతుల బాధలపై వ్యవసాయ శాఖ కమిషన్ కోదండ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి రైతుల కష్టాల గురించి వివరించిన కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్. సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ కమిషన చైర్మన్ కోదండ రెడ్డి రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతు రాజ్య స్థాపనే కిసాన్ పరివార్ లక్ష్యమని డాక్టర్ వివేక్ తెలిపారు.

# మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్... అద్వైత్ కుమార్ సింగ్.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు వివిధ సంక్షేమ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి బాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి భాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు,మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ



అధికారి విజయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్,



వినోద్, కుల సంఘాల నాయకులు కామా సంజీవరావు, కిషన్ నాయక్ బోద లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, సాయికుమార్, పింద్రాల రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పోస్ట్ కార్డు ఉత్తరాల ప్రచారం.






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** బలపాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం కోసం నూతన విద్యార్థుల నమోదుకై తమ తల్లిదండ్రులకు మా ప్రభుత్వ బడి అన్ని సౌకర్యాలతో , ప్రైవేటు పాఠశాలకు దీటుగా, మేము చదువుతోపాటు ఆటలు, చిత్రలేఖనం, జనరల్ నాలెడ్జ్ , సాంస్కృతిక కార్యక్రమాలలో మేము ముందుంటున్నాం. కాబట్టి మీరు మా పాఠశాల గురించి మన ఇరుగుపొరుగు వారికి తెలియజేసి వారి పిల్లల్ని కూడా మా పాఠశాలలో చేర్పించమని ప్రోత్సహించండి. ఇక్కడ పైసా ఖర్చు లేదు.విద్యతో పాటు అన్ని సౌకర్యాలు ఉచితంగా పొందవచ్చని తెలియజేయండి. మా ప్రభుత్వ బడికి సహకరించండి.అంటూ.వినూత్న రీతిలో ఉత్తరాల ద్వారా తెలియజేస్తూ పోస్ట్ బాక్స్ లో ఉత్తరాలను వేసి ఒక నూతన వరవడికి శ్రీకారం చుట్టారు.పాఠ్యాంశానికి అనుగుణంగా, కనుమరుగైన ఉత్తరాలు, వాటిని రాసే విధానాన్నీ మరియు పోస్ట్ ఆఫీస్ యొక్క విధులు, వాటి వినియోగం గురించి తెలియజేస్తూ మా ప్రాథమిక పాఠశాల 4,5 తరగతుల విద్యార్థులచే పిల్లల నమోదుకై తల్లిదండ్రులకు ఉత్తరాలచే ప్రచారం చేయించామని ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత తెలియజేశారు. ఈ ప్రయత్నంలో మా పాఠశాల ఉపాధ్యాయులు టి.మమత, వి.జ్యోతి, టి. రామారావు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం ఏప్రిల్ 11 తరంగాలు:** ఈనెల 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను గణపురం మండలం లోని నిరుద్యోగ యువతి యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. శుక్రవారం గణపురం మండలంలోని గాంధీనగర్ ,మైలారం గ్రామాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 15 లోగా గూగుల్ ఫామ్ క్యూఆర్ కోడ్ ద్వారా పేరు నమోదు చేసు కోవాలని ఎస్ఐ యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఎన్నికల క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సంకా బద్రి నారాయణ నియామకం



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 11, (తరంగాలు)** పి ఆర్ టి యు టి ఎస్ ఎన్నికల క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా పి ఆర్ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు భూక్యా రామోజీ నాయక్ మరియు మండల ప్రధాన కార్యదర్శి కాపర బోయిన సుజాత మరియు జిల్లా రాష్ట్ర బాధ్యులు. మరియు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కి రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు.

# ఖబర్దార్ జూజుల శ్రీనివాస్

**-ఎత్తరి మారయ్య**



**తరంగాలు కుత్బుల్లాపూర్** బీసీలకు న్యాయం చేయాలని పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితను విమర్శించే అర్హత బిసి నాయకుడిగా చెప్పుకుంటున్న జూజుల శ్రీనివాస్ కు లేదని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య ఖండించారు.

శుక్రవారం ఎమ్మెల్సీ కవితపై బీసీ నాయకుడు జూజుల శ్రీనివాస్ మాట్లాడిన వ్యాఖ్యలపై మారయ్య ఘాటుగా స్పందించారు. జాజుల శ్రీనివాస్ గాజుల శ్రీనివాస్ గా మాట్లాడుతున్నారని, 20 ఏళ్ల ఉద్యమం అని బీసీల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటున్న తమకు కొంచెం సిగ్గుండాలి అని విమర్శించారు. ఇప్పటివరకు బీసీల కోసం ఏమీ జీవోలు తీసుకొచ్చినారో, ఏమీ సాధించినారో గత సంవత్సర కాలం నుండి బీసీ బిడ్డలను మోసం చేస్తూ పూటగడుపుకంటూ.. బీసీ బిడ్డలను వెంటవేసుకొని బీసీల కోసం మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడే అర్హత తమకు లేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున బిసి వాణి వినిపిస్తున్న సమయంలో బీసీలకు ఏదైనా మంచి చేయాలని చూడాలి కానీ ఒక పార్టీకి వత్తాసు పలకుతూ పూట గడుపుకునే తమరు బీసీల నాయకుడివా లేకపోతే ఏజెంట్ వా అని ప్రశ్నించారు. బీసీల పరువు తీస్తూ బీసీల గురించి మాట్లాడే అర్హత హక్కు నీకు లేదని, ఖబర్దార్ జూజుల శ్రీనివాస్ బీసీలు నాయకులు అనగానే తమరు నాయకుడైనట్లు కాదని, బీసీలకు ద్రోహం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎత్తరి మారయ్య హెచ్చరించారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**గణపురం ఏప్రిల్ 11 తరంగాలు:** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా అణగారిన కులాల ప్రజల్లో విద్యా వ్యాప్తికి తన కృషిని కొనసాగించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ దూడపాక శ్రీనివాస్ రజనీకాంత్ సంపత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం ఏప్రిల్ 11 తరంగాలు:** మద్యం సేవించి వాహనాల నడిపితే చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.అతిగా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతూ వాహనాల తనిఖీలో పట్టుబడిన గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన పోలు రమేష్ కు భూపాలపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ , ఎన్ రామచందర్ రావు ఐదు రోజుల జైలు శిక్ష విధించారని మద్యం సేవించి వాహానాలు నడిపే వారికి అదే విధంగా త్రిబుల్ రైడింగ్ మైనర్లు డ్రైవింగ్ చేసినట్లయితే వారికి పై శిక్షలు వర్తిస్తాయని హెచ్చరించారు.

# అంగన్వాడి సెంటర్ గర్భిణులు బాలింతలు పిల్లలు తగు జాగ్రత్తలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** మహబూబాబాద్ టౌన్ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చాపల మార్కెట్ ఏరియా అంగన్వాడి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు సూచనలు చేసిన అంగన్వాడి ఏరియా సూపర్వైజర్ పద్మావతి.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బోడా సుజాత మరియు వారి తల్లిదండ్రులు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందించడం ద్వారా మాత్రమే మంచి పౌరులుగా ఎదుగుతారని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం అన్ని రకాల విటమిన్లు వచ్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మిల్లెట్స్ పప్పు ధాన్యాలు అండ్ మిగతా కూరగాయలు అన్నిటిని ప్రదర్శించారు.

# చనిపోయిన కుటుంబాల వారసులకు కారుణ్య నియామకాలు భర్తీ చేయాలి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లాలోని మల్యాల ఉద్యానవన కళాశాల లో గతంలో పనిచేసే చనిపోయిన కుటుంబాల వారసులకు మరియు గతంలో పనిచేసిన వారికి మరియు గతంలో దినసరి కూలీలుగా పనిచేసిన వారికే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నేడు శీనా నాయక్ తో బి అజయ్ సారథి రెడ్డి రెండు గంటలపాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మల్యాల లో కళాశాలనే నమ్ముకొని మల్యాల ప్రాంతంలో పనిచేశారని అన్నారు కళాశాల ఏర్పడ్డ నాటి నుండి ఎంతోమంది తమ సేవలు కళాశాలకు అందించి కొందరు చనిపోయారని కూడా తెలిపారు మరియు ఏర్పడడానికి దిలసరి కూలీలుగా చాలామంది పని చేశారు అని తెలిపారు ఈ సందర్భంగా చీనానాయక్ తో బి అజయ్ సారథి రెడ్డి గతంలో చనిపోయిన వారి కుటుంబాలకే మరియు దినసరి కూలీలుగా పని చేసిన వారికి మల్యాల ప్రాంతం వారికే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు, ఈ సందర్భంగా సానుకూలుగా స్పందించిన డీన్ చీనా నాయక్ గారు తప్పకుండా మల్యాల ప్రాంతానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఇటీవల డీన్ గా పదోన్నతి పొందిన చీనానాయక్ గారిని, మరియు, ప్రొఫెసర్ లక్ష్మి ,కళాశాల అడ్మిన్ ఆఫీసర్ ని బి అజయ్ సార్దిరెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, షరీఫ్, మహబూబ్ అలీ, యాకూబ్ కతీజ యాకమ్మ రాములమ్మ సుల్తానా లక్ష్మీ యాకమ్మ మరియు పెరుగు కుమార్ వెలుగు శ్రవణ్ ఆబోతు అశోక్ జనగం ప్రవీణ్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ నక్క నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల ఆదర్శ విద్యా విధానం కోసం పోరాడుదాం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:** కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, మహబూబాబాద్ జిల్లా శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. నిమ్న కులాల వారి కోసం. స్త్రీల కోసం దేశంలోనే ప్రప్రథమంగా పాఠశాలలు స్థాపించి విద్య వ్యాప్తి ద్వారా వారిని దాస్య విముక్తిని చేసేందుకు. కుల వివక్షతను సాంఘిక దోపిడిని మూఢనమ్మకాలను వాటికి కేంద్ర.బిందువైన బ్రాహ్మణ ఆధిపత్యాన్ని బద్దలు కొట్టేందుకు తిరుగుబాటు బావుటాను ఎగరవేసిన తొలి తరం సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. మన దేశంలో విద్య అగ్రవర్ణాల గుప్త సొత్తుగా ఉండేది. స్త్రీలైతే ఏ కులానికి చెందిన వారైనా నాలుగు గోడల మధ్య బందీలుగా పడి ఉండాల్సిందే .విద్య మీద రాజ్యం మీద .మతం మీద. బ్రాహ్మణులదే తిరుగులేని పెత్తనం ఆచారాలు. సాంప్రదాయాలు. ధర్మం. న్యాయమంటూ వారు బోధించే నీతులన్నీ .వారి ఆధిపత్యం కొరకే అన్నట్లు నడిచిన కష్టమైన ఆనాటి కాలంలోనే సమానమైన మరో సమాజం కోసం నడుం బిగించాడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు నేటి జరుగుతున్న కుల వివక్ష రూపాలపై పూలే స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని రామ్మూర్తి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య జిల్లా నాయకులు మందుల మహేందర్ .చేపూరి గణేష్ . మచ్చ వెంకన్న. సువర్ణపు ముత్తయ్య. అశోక్. తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# బాలల అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర కీలకం



-మహబూబాబాద్ జిల్లా షీ టీమ్స్..... ఎస్ఐ సునంద.
-చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్.... డాక్టర్ నాగవాణి.




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
పట్టణంలోని ముదిరాజ్ భవన్ నందు ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ నాగమణి హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు పిల్లల పట్ల అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని పిల్లలు అనేక రకాలుగా హింసకు గురవుతున్నారని ఇలా హింసకు గురైన పిల్లలు, బాధితులుగా మారిన పిల్లలు సరైన సంరక్షణ చర్యలు చేపట్టకపోతే అక్రమ రవాణాకు గురై అవకాశాలు ఉన్నాయని మరి ముఖ్యంగా బాలల అక్రమ రవాణాకు అనేక మార్గాలు అక్రమ రవాణా దారులు ఎంచుకుంటున్నారని, దీనికి ముఖ్యంగా బాధితులను తరలించడానికి అక్రమ రవాణా జరపడానికి ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అయితే నిరంతరము రహదారుల్లో ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు లారీ మరియు బస్ డ్రైవర్లు రవాణా వ్యవస్థలో ఉంటున్నారు కాబట్టి ఇటువంటి అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా మహిళలని, బాలలని అక్రమంగా ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి తరలిస్తున్నట్లయితే దానిపైన నిఘా ఉంచాలని అట్టి సమాచారాన్ని తెలిస్తే వెంటనే పోలీస్ 100 లేదా చైల్డ్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం నందు హాజరైన షీ టీమ్స్ ఎస్సై సునంద మాట్లాడుతూ మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ వారు నిర్వహించినటువంటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల పట్ల జరుగుతున్న నేరాలలో కొంతమంది డ్రైవర్లు కూడా ఉంటున్నారని కాబట్టి తెలిసి ఎవరు కూడా తప్పు చేయకుండా ఉండడానికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అవసరమని తెలిపారు. అయితే నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులు అత్యధికంగా గంజాయికి మరియు ఆల్కహాల్ కు అలవాటు పడడం వలన ఇటువంటి నేరాలు అత్యధికంగా చేయడం జరుగుతుందని కాబట్టి డ్రైవర్లు మత్తు పదార్థాలకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు అంతేకాకుండా మీ మీద నమ్మకం తోటి పిల్లల్ని గాని, మహిళలు గాని ఆటోలను ఆశ్రయిస్తారని కాబట్టి సురక్షితంగా ప్రయాణికులను గమ్యం చేర్చడమే మీ బాధ్యతను తెలిపారు. ఎవరైనా పిల్లల్ని వేధింపులకు గురిచేసిన ఇబ్బందుల గురిచేసిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712656935 మరియు డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని కోరారు .బాలల పరిరక్షించడానికి పోలీస్ సిబ్బంది ఎప్పుడు కూడా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర. శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు శిరీష ,మరియు సమరారెడ్డి ,ఆటో యూనియన్ అధ్యక్షులు వీరన్న , పోలీస్ సిబ్బంది సుప్రజ, అరుణ, పార్వతి ,రమేష్ తదితరులతో పాటు ఆయా ప్రాంతాల నుండి సుమారు 60 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

# ముత్యాలగూడెం గ్రామంలో విద్యుత్ లిసమస్యను తీర్చిన మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి





**పాలేరు ఆర్సీ 11 ఎప్రిల్ (తరంగాలు).**
కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామంలోని కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ సమస్యతో బాధపడుతున్న ముత్యాల గూడెం గ్రామ వాసులకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబురు దయాకర్ రెడ్డి ఈ సమస్యను తీర్చారు. ముత్యాల గూడెం గ్రామంలోని కొన్ని బజార్ లు మరియు కొన్ని ఇండ్లు కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ సమస్యలతో చాలా బాధపడు తున్నారు. ఈ విషయం మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి తెలియజేయగా వారు వెంటనే స్పందించి 30 విద్యుత్ స్తంభాలను మరియు విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య ను తీర్చారు. ఈ విద్యుత్ సమస్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మంకెన వాసు, దగ్గర ఉండి పనులు చేయించారు.

# జమండ్లపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
జమాండ్లపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా సోమారపు వీరాస్వామి ఎస్ సి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు. పాల్గొని పూలే ని కొనియాడారు ఈ కార్యక్రమంలో బండి వెంకన్న గౌడ్, అంబాల లక్షమయ్య, జుజ్జురి వెంకటస్వామి, కుక్కముడి వెంకన్న,అంబాల కృష్ణయ్య, మారగాని సురేష్ గౌడ్, శేనిగరపు కుమార్, రావుల యాకయ్య, నాంపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల ఉద్యమాలతోనే మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకోగలం

-మహబూబాబాద్ లో కామ్రేడ్ జార్జి రెడ్డి సంస్మరణ సభ.
-దేశంలో బిజెపి -ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మత రాజకీయాలను, మోడీ ప్రభుత్వం పెంచిపోషిస్తున్న మతోన్మాద ఫాసిజాన్ని ప్రగతిశీల ఉద్యమాలతో నే అడ్డుకోగలమని..... ప్రముఖ కవి, గాయకులు..... కొమిరే వెంకన్న, పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ లు అన్నారు.




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత,పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి స్మారక వారోత్సవాల్లో భాగంగా "జార్జి రెడ్డి సంస్మరణ సభ" పి.డి.ఎస్.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల గౌతమ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కొమిరే వెంకన్న,కాంపాటీ పృథ్వీ లు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపనకు జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఆర్.ఎస్.ఎస్, సంఘ్ పరివార్, వి.హెచ్.పి, భజరంగ్ ధళ్ ల మతోన్మాద ఫాసిస్టు చర్యలు పేట్రేగిపోతున్నాయని, ఫలితంగా దేశ లౌకిక వ్యవస్థ, భిన్నత్వంలో ఏకత్వా స్ఫూర్తి, పౌరుల ప్రజాస్వామిక హక్కు లు పూర్తిగా ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం మనవాద రాజ్య స్థాపనే ధ్యేయంగా, విద్యా కాషాయీకరనే లక్ష్యంగా, విద్యారంగంలో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకువస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భావి భారత పౌరుల మెదళ్లలో కుల, మత, అంధత్వంతో కూడిన మూఢత్వా భావాలను నింపుతూ వారిని కుల,మత ఉన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్.సి.యు. భూముల వేలాన్ని విరమించుకొని, 2324 ఎకరాల భూములను యూనివర్సిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని, ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన అప్రజాస్వామిక సర్కులర్ ను ఉపసంహరించుకొని, యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. టి.యు.సి.ఐ. రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవిలి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు డిగ్రీలు, పీజీలు, పీహెచ్డీలు పూర్తి చేసుకున్న విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు,అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) మహబూబాద్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య, పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు బానోతు నందీశ్వర్, జిల్లా నాయకులు సుహిత లు ప్రసంగించగా, రోహిత్, శ్రావణ్, ఓంకార్ ,ప్రవీణ్, సమీందర్ రెడ్డి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.





**చెన్నారావుపేట శుక్రవారం ఏప్రిల్ 11 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా వేద పండితులు గణపతిపూజ, పుణ్యహావచనము, మండపపారాధన, రక్షాబంధము,అంకురహెూనము పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శనివారం రోజున స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు, ఈ కళ్యాణోత్సవానికి చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, పూజా కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి చైర్మన్ ఊడుగుల వేణు, మాజీ సర్పంచ్ అందే పార్వతి వెంకటేశ్వర్లు, గుళ్ళపల్లి నాగరాజు, హనుమాన్లు ఉపేందర్, పరికిపండ్ల ఏకాంబరం, ఆరెల్లి మల్లయ్య, సంగే శంకర్, వీరస్వామి, రమేష్, బిక్షపతి, రమేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ టిడిపి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 తరంగాలు:**
మహానుభావుడు జ్యోతిరావు పులే 199 వ జయంతి పురస్కరించు కుని శుక్రవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహంనికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించుచున్న కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్, మహబూబాబాద్ పిట్టల రాము, టిడిపి మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ప్రెమ్ చంద్ వ్యాస్,టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి, బోమ్మవెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు, టిడిపి మాజీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, తల్లాడ శ్రీనివాస్ ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలేగారు అంటరాని తనం,కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం కృషి చెసిన మహనీయుడుని,సమాజంలోసగమైనమహిళలకు సమానహక్కులను కల్పించాలని గళమెత్తిన మహనుబావుడని తెలిపారు.



## జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి




**భువనగిరి,ఏప్రిల్ 11, తరంగాలు:** భువనగిరి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకల కార్య క్రమంలో,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,పాల్గొని విగ్రహానికి,పూలమాలవేసి నివాళులర్పించడం అనంతరం యాదాద్రి,భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో,ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించు కెసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు,కిరణ్ కుమార్ రచ్చ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మైనారిటీ నాయకులు శేక్ మజహర్ బబ్లు,రహీం మోత్కుపల్లి అజయ్ నాగారం సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం వారి సంక్షేమం కోసం పనిచేసేది ఎర్రజెండానే...

**–బిక్షా నాయక్ వర్ధంతి సభలో డబ్బికార్ మల్లేష్**




**మిర్యాలగూడ ప్రతినిధి// ఏప్రిల్ 11, తరంగాలు:** పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా పార్టీ మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ వద్ద ఉన్న భిక్షా నాయక్ స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు గాని నేడు గాని పేదల కోసం వారి సంక్షేమం కోసం పాలకులపై రాజులేని పోరాటాలు చేస్తున్నది ఎర్రజెండా మాత్రమేనని చెప్పారు పేదలు ఎర్రజెండాకు అండగా నిలవాలని కోరారు బిక్ష నాయక్ రిక్షా కార్మికుడిగా ఉండి రిక్షా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేశారని పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన చనిపోయి 46 సంవత్సరాలు అవుతున్న ప్రకాష్ నగర్ బాపూజీ నగర్ ప్రాంత ప్రజలతో పాటు దీక్ష కార్మికులు నేటికీ గుర్తుంచుకొని ఆయన వర్ధంతిని నిర్వహించడం ఆయన చేసిన ఉద్యమానికి స్ఫూర్తిదాయకం అన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శి రవి నాయక్, నాయకులు దేశిరం నాయక్, తిరుపతి రామ్మూర్తి, రాంచంద్రు, జగన్ నాయక్, గోవర్ధనా, సాంబ నాయక్, నిరంజన్, రాము, పులమ్మా, లక్ష్మి నారాయణ, ఉన్నం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కుట్టు మిషన్ పంపిణీ

**కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో ముంజల సుజాత కుటుంబానికి 20వేల రూపాయల కుట్టు మిషన్ అందజేత**

**కె ఏఎన్ ఏ ప్రతినిధులకు అభినందనలు,ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు**

**బాధిత కుటుంబానికి కుట్టు మిషన్ పంపిణీ**




**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు:** కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి కుట్టు మిషన్ పంపిణీ చేశారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట నల్లబెల్లి గ్రామానికి ముంజల సుజాత భర్త అనిల్ (30) ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీదనుండి కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొందు మృతిచెందాడు.సుజాత అతి చిన్న వయసులో భర్త ను కోల్పోయి ఇద్దరు పిల్లలతో నిరాశ్రయురాలుగా జీవనం గడుపుతున్నది. పేదరికంలో ఉన్నారని వీరికి సంబంధించిన వివరాలు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ మరియు జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా టెస్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.20 వేల ఖరీదు గల కుట్టు మిషన్ మరియు గార్మెంట్స్ ను అందజేశారు.గడ్డం రాజు గౌడ్, మరియు పట్టాపురం ఏకాంత గౌడ్ కే ఎ ఎన్ ఎ స్థానిక వాలంటీర్లు నాతి గణేష్ వారి సహకారంతో అందజేశారు.బాధిత కుటుంబానికి సహాయం చేసినందుకు (కేఏఎన్ఏ) కానా సంస్థని తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు మరియు నల్లవెల్లి గ్రామ గౌడ సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం సంపత్ గౌడ్,గౌడ సంఘం గిరగాని యాదగిరి గౌడ్, ముత్యం పాపయ్య, అంబాల సంపత్ గౌడ్, అంబాల యాకన్నా, బొమ్మెర రాజు గౌడ్, బొమ్మెర ఎల్లగౌడ్, ముత్యం అనిల్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 11, తరంగాలు:** అనాధ,పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా,ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన భవనం నిర్మించు కుంటు న్నామని భువనగిరి శాసన సభ్యులు,కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం,భువనగిరి బై పాస్ రోడ్,సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సము దాయం,పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం,భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు,తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ,భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు,చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి,6 నుండి 18 సంవత్సరాల,లోపు వయసు అనాధ,పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన,పనులు పూర్తి చేసి అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా,సంక్షేమ అధికారి నరసింహారావు,మున్సిపల్ కమిషనర్ రాజలింగం సి డి పి ఓ,నర్సింహా రమ,బీ ఆర్ బీ,కోఆర్డినేటర్ అనంతలక్ష్మి,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆర్సీ,ఏప్రిల్ 11, తరంగాలు:** ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని దివ్యాంగులు దరఖాస్తులను సమర్పించగా, తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, పిల్లలు తమను పోషించే విధంగా చూడాలని, అలాగే భూముల సమస్యలు ష్కరించాలని కోరుతూ వయోవృద్ధులు దరఖాస్తులను సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో (72) మంది దివ్యాంగులు, వయోవృద్ధులు వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు.దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కాగా కర్ణాటక రాష్ట్రం గుల్బర్గ పట్టణానికి చెందిన నాగమ్మ అనే మహిళ మనస్థాపానికి గురై ఇంట్లో నుండి బయటకు వచ్చి నల్గొండ రైల్వే స్టేషన్ లో ఉండగా సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ గుర్తించి మహిళా శిశు సంక్షేమ శాఖకు సమాచారం అందించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగమ్మను వైద్య కళాశాలలో చేర్పించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం గత 3 రోజులుగా సఖి సెంటర్లో ఆశ్రయం కల్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, శుక్రవారం నాగమ్మ కుటుంబ సభ్యులు నల్గొండకు రాగా, జిల్లా కలెక్టర్ సమక్షంలో నాగమ్మ ను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ,వారి బాగోగుల బాధ్యత వారు కన్న పిల్లలపై ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులను ప్రేమానురాగాలతో చూసుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, నల్గొండ , దేవరకొండ, చండూరు ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించి యు డి ఐ డి పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.



## జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పలువురిని సన్మానించిన బీసీ జేఏసీ నేతలు




**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 11, తరంగాలు:** ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగస్తులు పత్రికా విలేకరులకు, లాయర్, కి ఘనంగా సన్మానీచడం జరిగింది. మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నూతనంగా మిర్యాలగూడకు వచ్చిన సబ్ రిజిస్టర్ బలరాం మరియు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నేతి సత్యనారాయణ మరియు ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన గుండెపూరి వెంకటేశ్వర్లు ఆ ముగ్గురికి బిసి జేఏసీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు సామాజిక సేవకులు ఈ కార్యక్రమాన్ని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ బీసీ రాష్ట్ర నాయకులు కోల సైదులు బీసీ రాష్ట్ర నాయకులు తమ్మడ బోయిన అర్జున్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, యాదవ సంఘం అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ డాక్టర్ రాజు, తిరుమలగిరి అశోక్, కొండయ్య నాయుడు, పి సత్యనారాయణ, కడప వెంకటేశ్వర్లు, డాక్టర్ పండిట్ శ్రీనివాస్, కొండారం శ్రీనివాస్, దుగ్గి శ్రీనివాస్, పోగుల సైదులు, అంజి బాబు, సుదర్శన్, బాల శ్రీనివాస్ నాయుడు, శీలం వీరస్వామి, ఎర్రయ్య, మధుసూదన్, మట్టయ్య, భాస్కర్, అడ్వకేట్ నాయిని భాస్కర్, పృథ్వీరాజ్, బత్తుల కృష్ణ, ఈశ్వర చారి, బ్రహ్మ ముని, పి శ్రీనివాస్, నక్క శ్రీనివాస్, పండిట్ శ్రీనివాస్, గంధం సైదులు, నారాయణ, అప్పారావు, బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.